# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెల్లూరు రీజియన్ లో రూ 7,180/- నెలవారీ ఏకమొత్తం ప్రతిఫలం మీద డ్రైవరు ఉద్యోగానికి కాంట్రాక్టు పద్ధతిన నియామకము కొరకు ధరకాస్తులు కోరబడుచున్నవి.

1.ఉద్యోగాల సంఖ్య:219 (162+57 వెయిట్ లిస్ట్)

గమనిక: పైన పేర్కొనబడిన ఉద్యోగాల సంఖ్య తాత్కాలికం మాత్రమే మరియు అవి పెంచబడవచ్చును లేదా తగ్గించబడవచ్చును.

2. ఉద్యోగాల రిజర్వేషన్ :

(ఎ) ఈ అన్ని ఉద్యోగాలలో 33 1/3% ఉద్యోగాలు మహిళా అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.

(బి) బిసి లకు 29% రిజర్వేషను (7% బిసి-ఏ , 10% బిసి-బి, 1% బిసి-సి, 7% బిసి-డి, 4% బిసి-ఈ

(సి) SCలకు 15%, ST లకు 6% మరియు మాజీ సైనికోద్యోగులకు 2% రిజర్వేషను కలదు.

3. అర్హతలు మరియు ఇతర అర్హతా ప్రమాణాలు:

అభ్యర్థి (ఎ) ప్రాంతీయ భాషా తెలుగు లేదా ఉర్దూ చదువుట వ్రాయుట వచ్చిఉండాలి. (బి) ఎత్తు 160 సె.మీ కంటే తక్కువ ఉండరాదు. (సి) ఎంపిక తేది నాటికి 18 నెలలు తక్కువ కాకుండా ప్రయాణికులను తీసుకువెళ్లే భారీ వాహనాలు మరియు సరుకులను తీసుకువెళ్ళే భారీ వాహనాలు లేదా హెవీ ట్రాన్స్ పోర్టు వాహనములు నడుపుటకు చెల్లుబాటైన లైసెన్సు కలిగి ఉండాలి. (డి) తే.01-07-2013ది నాటికి వయస్సు 22 సం: పై బడి మరియు 35 సంవత్సరముల లోపు ఉండవలెను. (ఇ) యస్ సి / యస్ టి/బీసీ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి 5 సంవతరముల సడలింపు ఉండును. (ఎఫ్) మాజీ సైనికోద్యోగులు ఎవరైతే భారత యూనియన్ రక్షణ రంగంలో మిలిటరీ హెవీ డ్యూటీ వెహికల్ లైసెన్స్ ను పొంది ఉన్నచో అట్టి కాలపరిమితిని అర్హతగా పరిగణించబడును. అట్టి వ్యక్తులను నిర్ణయించబడిన వయో పరిమితి 45 సంవత్సరముల వరకు సడలించబడును (జి) ఇప్పటి వరకు గత 7 సం॥లకు తగ్గని కాలానికి తప్పనిసరిగా స్థానిక ప్రాంతానికి చెందినవారై ఉండాలి. ధానికి సంబంధించిన నివాస ధ్రువీకరణ పత్రము (యం.ఆర్.వో/వి.ఏ.ఓ చే జారిచేయబడినది.) తప్పక జతపర్చవలెను.

(హెచ్) రాష్ట్ర పతి ఉత్తర్వు అనగా కంబైన్డ్ మెరిట్ పైన స్థానికేతరులకు మరియు స్థానికులకు 20% మరియు స్థానిక అభ్యర్ధులకు 80% అమలు చేయబడుతుంది. (ఐ) డ్రైవింగ్ లైసెన్స్ (అన్ని ఎండార్స్‌మెంట్లు మరియు అన్నీ రెన్యువల్స్ చూపిలా).

గమనిక : పై డాక్యుమెంట్ల/సర్టిఫికేట్లు ధ్రువీకరించిన జెరాక్స్ కాపీలను మాత్రమే ధరఖాస్తుతో జతపర్చవలెను. ఒరిజినలు డాక్యుమెంట్లు/సర్టిఫికేట్లు ఇంటర్వ్యూ సమయమున తప్పక చూపవలెను.

ధరకాస్తుల అమ్మకము :

(ఎ) నిర్ణీత దరఖాస్తు ఫారాలు నెల్లూరు రీజియన్ పరిధిలోని అన్ని డిపో మేనేజర్ల కార్యాలయాల్లో తే.21/01/2013 నుండి తే. 08/02/2013 వరకు అన్ని ఆఫీసు పని దినములలో 10.30 గం:ల నుండి 17.00 గం:ల వరకు అమ్మకానికి వుంచబడతాయి.

(బి) అభ్యర్ధులంధరు నిర్దిష్ట కౌంటర్ల వద్ద నిర్ణీత దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయాలి. అందుకుగాను రూ.100/- (వంద రూపాయలు మాత్రమే) చెల్లించాలి. (సి) బయటి ఏజన్సీలచే విక్రయించబడిన ధరఖాస్తు ఫారాలు లేదా ధరఖాస్తుల జెరాక్స్ కాపీలు అంగీకరించబడవు.

ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజి చే స్పాన్సర్ చేయబడిన అభ్యర్ధుల ధరఖాస్తులు:

ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజి ల వద్ద తమ పేర్లను నమోదు చేసుకున్న మరియు ఈ ఉద్యోగాలకు స్పాన్సర్ చేయబడిన అభ్యర్ధులు మరియూ జిల్లా సైనిక సంక్షేమ బోర్డుచే స్పాన్సర్ చేయబడిన మాజీ సైనికోద్యోగులు కూడా నిర్దిష్ట కౌంటర్ల నుండి దరఖాస్తు ఫారాలను రూ.100/- లు చెల్లించి కొనుగోలు చేయాలి మరియు కావలసిన అన్ని ఎంక్లోసర్ లతో సహా వాటిని నిర్ణీత సమయములోగా ధాఖలు చేయాలి. ధరఖాస్తు ధాఖలుకు సంబంధించి ఈ అభ్యర్ధులకు ఎటువంటి తదుపరి సమాచారం ఇవ్వబడదు. అభ్యర్ధి ఒక ఉద్యోగము కొరకు ఒక ధరఖాస్తు కంటే ఎక్కువ ధాఖలు చేయరాధని గమనించగలరు.

ధరఖాస్తు రిజిస్ట్రేషన్ రుసుము:

యస్.సి/యస్.టి/బి సీ/మాజి సైనికోద్యోగులు మినహా ఇతర అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తుఫారం ధాఖలుచేయు సమయములో రూ.100/-(వంద రూపాయలు మాత్రమే) చెల్లించాలి. ఒకసారి చెల్లించిన ధరఖాస్తు రుసుము వాపసు ఇవ్వబడదు.

డ్రైవరు ఉద్యోగానికి PHC అభ్యర్ధులు ధరఖాస్తు చేయుటకు అర్హులు కారు.

ధరఖాస్తు ధాఖలు:

పూర్తిచేసిన ధరకాస్తులను వాటిని కొనుగోలు చేసిన డిపోమేనేజరు వారి కార్యాలయములోనే ధాఖలు చేయాలి.

ధరఖాస్తు రిజిస్ట్రేషన్ కొరకు అవసరమైన రుసుము కూడా నగదుగా డిపోమేనేజరు వారి కార్యాలయములో చెల్లించాలి. డిమాండ్ డ్రాఫ్ట్/బాంక్ పే ఆర్డర్ /చెక్కులు అనుమతించబడవు.

ధరఖాస్తు ధాఖలు చేయుటకు ఆఖరి తేది:

తే.08.02.2013 సాయంత్రము 05.00 గం.ల వరకు

ఏ కారణాలు చూపకుండా ఏ దశలోనైనా/ఏ సమయములోనైనా నియామక ప్రక్రియను రద్దుచేయు హక్కు కార్పొరేషనుకు కలదు.

సి. రవికుమార్

రీజనల్ మేనేజర్

నెల్లూరు రీజియన్ :: నెల్లూరు